నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

మంగళవారం 26 డిసెంబర్ 2023 | TUESDAY, DECEMBER 26, 2023 | MEDAK | పేజీలు PAGES : 8


# ఏసు స్మరణలో..

క్రిస్మస్

## మెదక్ చర్చిలో వైభవంగా 99వ క్రిస్మస్ వేడుకలు

ఏసుప్రభు మార్గం అనుసరణీయం

వచ్చే ఏడాది పొడవునా శతాబ్ది వేడుకలు: బిషప్ పద్మారావు

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపిన పద్మాదేవేందర్‌రెడ్డి

లోపలి పేజీల్లో..



సిద్దిపేట సీఎస్ఐ చర్చిలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న హరీశ్‌రావు

క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆకాంక్షించారు. సిద్దిపేటలోని సీఎస్ఐ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, సంబురాలు జరుపుకొన్నారు. ఏసు ప్రభు దీవెనలు అందరిపై ఉండాలని ప్రార్థించారు.

- సిద్దిపేట టౌన్, డిసెంబర్ 25



భక్తులతో కిక్కిరిసిన కరుణామయుడి సన్నిధి



## అందరి జీవితాల్లో కాంతులు నింపాలి

ప్రజాసేవకే జీవితం అంకితం

మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

5



**ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ కెథడ్రాల్ చర్చిలో** క్రిస్మస్ సంబురాలు అంబరాన్నంటాయి. సోమవారం తెల్లవారుజామున శిలువ ఊరేగింపుతో వేడుకలు ప్రారంభమయ్యాయి. లోక రక్షకా.. ఏసుప్రభువా కాపాడు అంటూ భక్తులు ప్రార్థించారు. మొదటి ఆరాధనకు మెదక్ డయాసిస్ అధ్యక్ష మండల బిషప్ రెవరెండ్ పద్మారావు హాజరై భక్తులనుద్దేశించి వాఖ్యోపదేశం వినిపించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి సీఎస్ఐ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. 2024 సంవత్సరాంతం వరకు శతాబ్ది వేడుకలు నిర్వహించనున్నట్లు బిషప్ తెలిపారు. ఏసు చూపిన బాటలో అందరూ నడుచుకోవాలని ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలపై ఏసు ప్రభువు దీవెనలు ఎల్లవేళ లా ఉండాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆకాంక్షించారు. క్రిస్మస్‌ను పురస్కరించుకొని భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సీఎస్ఐ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేశారు. చర్చి ప్రధాన ద్వారం వద్ద మెటల్ డిటెక్టర్లతో పోలీసులు తనిఖీ చేశారు. డీఎస్పీ ఫణీంద్ర ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటుచేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. మెదక్ చర్చి వద్ద మంగళ , బుధవారం జాతర సాగనున్నది. జాతరను పురస్కరించుకొని పలురకాల దుకాణాలు వెలిశాయి.

- మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 25

## 'ప్రజా పాలన' విజయవంతం చేయాలి

28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన

క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లే బాధ్యత అధికారులదే..

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

6



సంగారెడ్డిలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ

**అర్హులకు ప్రభుత్వ పథకాలు** అందించే దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా పాలన కార్యక్రమం అమలుపై జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజా పాలనలో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రభుత్వ వాగ్దానాల అమలులో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

- సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 25

## పకడ్బందీగా 'ప్రజా పాలన'

అన్ని ఏర్పాట్లతో అధికారులు సిద్ధంగా ఉండాలి

గ్రామసభలు సజావుగా నిర్వహించాలి

అలసత్వం వహించవద్దు

అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలి

ఒకరోజు ముందు గ్రామాలు, వార్డుల్లో దండోరా వేయించాలి

టెలీ కాన్ఫరెన్స్‌లో మెదక్, సంగారెడ్డి కలెక్టర్లు రాజర్షి షా, శరత్

8




మాట్లాతున్న సంగారెడ్డి కలెక్టర్ శరత్



సిద్దిపేటలో దివ్యాంగులకు సోలార్, ఇన్వర్టర్ కిట్లను అందజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

## దివ్యాంగులకు అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్

పింఛన్లు పెంచి ఆర్థిక ధీమా కల్పించారు

8

కాంగ్రెస్ సర్కారు పింఛన్లు పెంచి హామీ నిలబెట్టుకోవాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

సిద్దిపేటలో దివ్యాంగులకు పలు ఉపకరణాల అందజేత